దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

దుర్గామాత జాతరలో ఎమ్మెల్యే

నర్సాపూర్, మార్చి 9 : మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో దుర్గామాత జాతరకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యే పూజలు చేశారు. ఆమెతో మాజీ సర్పంచ్ శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

చేగుంటలో పోలీసుల కవాతు

చేగుంటలో పారా మిలిటరీ దళాల పోలీసులతో ఎస్సై బాల్‌రాజు

చేగుంట, మార్చి 9: చేగుంటలోని పలు వీధుల్లో పారా మిలిటరీ దళాలతో కవాతు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సీ డాక్టర్ బాలస్వామి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా ఓటు వినియోగించుకునేందుకు చేగుంట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో శనివారం కవాతు నిర్వహించారు.

పార్ట్‌టైమ్ అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 9 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో యూజీసీ స్థాయిలో పార్ట్‌టైమ్‌గా అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసంతిపిళ్లై శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌ల్లో బోధించేందుకు అభ్యర్థులు పీజీ, సెట్, నెట్ అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల వారు 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7901097706 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 9: తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తొనిగండ్ల శ్రీనివాస్, కర్రె బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన జిల్లా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాములు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కిసరి సిద్రం, సురేశ్, దాలిడు, కార్యదర్శిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పద్మారావు, అధికార ప్రతినిధిగా దుర్గయ్యను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

'సాధ్వి' చారిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మెదక్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): మహిళలు ప్రేమకు ప్రతిరూపమని, మనందరికీ స్ఫూర్తినిచ్చే అతి పెద్ద శక్తి అని జిల్లా కేంద్ర దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంసీహెచ్‌లో సాధ్వీ చారిట్రబుల్ చారిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని, మహిళలను గౌరవించడానికి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటారన్నారు. అనంతరం ఎంసీహెచ్ డాక్టర్లు, నర్సులను ఘనంగా సన్మానించారు. సాధ్వీ చారిట్రబుల్ చారిటీ అధ్యక్షురాలు శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కూలీలకు సన్మానం

నర్సాపూర్ మండలంలోని ఆవంచ గ్రామంలో ఉపాధి హామీ మహిళా కూలీలను ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు.

-నర్సాపూర్, మార్చి 9

బీవీఆర్ఐటీలో విద్యుత్ వాహనాల ఫైనల్ పోటీలు

నర్సాపూర్, మార్చి 9 : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో శనివారం విద్యుత్ వాహనాల (బాజా సైండియా-2024) ఫైనల్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో డి.వై పాటిల్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, ఆకుర్డి, మహారాష్ట్ర మొదటి బహుమతి, పింప్రీ చించ్వాడ్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, రెండో బహుమతి, విష్ణు ఇంజినీరింగ్ కాలేజీ ఫర్ ఉమెన్ భీమవరం మూడో బహుమతి పొందాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కేవీ. విష్ణురాజు హాజరయ్యారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా బీవీఆర్ఐటీలో ఈ పోటీలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ-బాజా సైండియా చైర్మన్ సంజయ్ నిబందే, సలహాదారు డాక్టర్ కేసీ.వోరా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ సుధీర్ గుప్తా, కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

9వ వార్డులో మంచి నీటి పైపులైన్ మరమ్మతులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, మార్చి 9: వేసవి దృష్ట్యా మున్సిపాలిటీలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ 9వ వార్డులో తాగునీటి పైపులైన్ మరమ్మతులను ఆయన పరిశీలించారు. అనంతరం కాలనీలో పర్యటించి పారిశుధ్య పనులు పరిశీలించారు. ఇంజినీరింగ్ విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్లు భూపాల్, వినీత్‌రాజ్ ఉన్నారు.

అట్టహాసంగా బండ్ల ఊరేగింపు

- వనదుర్గా భవానీ మాత దర్శించుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్,నర్సాపూర్ ఎమ్మెల్యే
- కిక్కిరిసిన వనదుర్గా భవానీ క్షేత్రం
- అంగరంగ వైభవంగా కొప్పోల్ ఉమాసంగమేశ్వర కల్యాణం
- అట్టహాసంగా బండ్ల ఊరేగింపు
- బోనమెత్తిన భక్తజనం, అలరించిన శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు

పెద్దశంకరంపేట : బండ్లు ఊరేగిస్తున్న భక్తులు

పాపన్నపేట/పెద్దశంకరంపేట,మార్చి 9 : వనదుర్గా మాత, కొప్పోల్ ఉమా సంగమేశ్వర క్షేత్రాలు శనివారం రెండో రోజు భక్తజన సంద్రమయ్యాయి. వనదుర్గా భవానీ మాతను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. కొప్పోల్ జాతరకు జిల్లా నలుమూలల నుంచేగాక హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. జాతర రెండో రోజు కీలక ఘట్టమైన బండ్ల ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. మహా శివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శనివారం ఉదయం నిర్వహించిన అన్నదానంతో ఉపవాస దీక్షలు విడిచారు. కొప్పోల్‌లోని ఆలయ ఆవరణలో ఉన్న కోనేరులో భక్తులు స్నానాలాచరించి, స్వయంభు లింగానికి జలాభిషేకాలు చేశారు. లింగోద్భావ సమయంలో ఉమాసంగమేశ్వరుడికి రుద్రాభిషేకం, శత రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, ఆకులపూజ, అన్నపూజ, కుంకుమార్చన చేశారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు భక్తులను అలరించాయి. ఆలయాలు విద్యుత్ కాంతులతో ధగధగలాడాయి. జాతర చివరి రోజు ఆదివారం రథోత్సవ క్రతువును ఆడంబరంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. తొక్కిసలాట జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

చిన్నశంకరంపేటలోని సోమేశ్వర ఆలయంలో భక్తులు గుమ్మటాల బండ్ల ఊరేగింపు

చిలిపిచెడ్: చండూర్‌లో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ ఎండ్ల బండ్ల ఊరేంగింపు

పాపన్నపేట : ఏడుపాయల వనదుర్గా భవానీ మాత శివరాత్రి జాతరలో భాగంగా బండ్ల ఊరేగింపు

రామాయంపేట : అయ్యప్ప ఆలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న చైర్మన్ జితేందర్‌గౌడ్

ఊరూరా జాతరలు

రాంపూర్‌లో స్వామి వారికి అన్నంతో అలంకరించి పూజలు చేసిన భక్తులు

చేగుంట, మార్చి 9: చేగుంట, నార్సింగి మండలాల్లో మహా శివరాత్రి జాతరలను వైభవంగా నిర్వహించారు. చేగుంట మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి రాజరాజేశ్వరి ఆలయం, రాంపూర్ శివాలయం, నార్సింగి లోని మల్లన్న జాతరలు శనివారం ముగిశాయి. రాంపూర్‌లోని శివాలయం వద్ద స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. అనంతరం అన్నదానం, ఒగ్గు కథ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, బిస్కి సాయికుమార్, రాంపూర్, కరీంనగర్, అనంతసాగర్, గోల్లపల్లి, మక్కరాజిపేట, కర్నాల్‌పల్లి, సోమ్లాలోక్యా తండాల భక్తులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో అన్నదానం

అన్నదానం చేస్తున్న భక్తులు

రామాయంపేట రూరల్, మార్చి 9 : మహా శివరాత్రిని పురస్కరించుకుని రామాయంపేట మండలం అక్కన్నపేటలో శనివారం అన్నదానం చేశారు.

14 నుంచి మల్లన్న జాతర

నిజాంపేట, మార్చి 9 : మండలంలోని నందగోకుల్‌లో ఈ నెల 14 నుంచి 20 వరకు మల్లన్న జాతరను యాదవ సంఘం నిర్వహించనున్నది. 18న మల్లన్న మేడాలమ్మ కల్యాణం, 19న రేణుకా ఎల్లమ్మ జమదగ్ని కల్యాణం ఉంటుందని సంఘం అధ్యక్షుడు కృష్ణయాదవ్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 9: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని సబ్‌మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శనిగలు, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. శనిగలు క్వింటాలుకు రూ.5440, పొద్దు తిరుగుడు క్వింటాలుకు రూ.6760 మద్దతు ధర ఉందన్నారు. తరుగు ఎక్కువ తీసుకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీతో పాటు ఇతర స్థలాల్లో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పనులు త్వరలో పూర్తి చేసి వినియోగంలోకి తీసురావాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చైర్మన్ సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ సువర్ణ అంజయ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ క్రాంతి, ఏడీఏ రాంప్రసాద్, సీఈవో రవి, నాయకులు రాయిని మధు, నారాగౌడ్, ఆర్ఎన్ సంతోష్, రాజేందర్‌గౌడ్, పెరుమాల్‌గౌడ్, సంగమేశ్వర్ తదితరులున్నారు.

పెద్దశంకరంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనోహరాబాద్ మండలం పాలాటలో రథోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఘనంగా రథోత్సవం

మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శివరాత్రి జాతరోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగారెడ్డిపేటలో శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, చెట్లగౌరారంలోని చెల్మానాయ గుట్ట వద్ద జాతరలు నిర్వహించారు. పాలాటలో రథోత్సవాన్ని నిర్వహించారు.

-మనోహరాబాద్, మార్చి 9

అక్కన్నపేటలో తాగునీటి ఎద్దడి

నల్లా వద్ద తాగునీరు పడుతున్న మహిళలు

రామాయంపేట రూరల్, మార్చి 9 : మండలంలోని అక్కన్నపేట 4వ వార్డులో తాగునీటి ఎద్దడి నెలకొన్నది. 10 రోజులుగా వార్డులో తాగునీరు రావడం లేదు. దీంతో రోడ్డు పక్కన ఉన్న నల్లా నుంచి గంటల తరబడి నిలబడి తాగునీరు బిందెల్లో తెచ్చుకుంటున్నారు. వేసవి కాలం ప్రారంభంలోనే ఈవిధంగా ఉంటే ఎండలు ముదిరిన తర్వాత మరిన్ని నీటి కష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలే అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది..

వారం రోజుల నుంచి వార్డులో తాగు నీరు రావడంలేదు. దీంతో రోడ్డు పక్కన ఉన్న నల్లా వద్ద నీటిని గంటల తరబడి నిలబడి పట్టుకుంటున్నాం. వార్డులో చాలా మంది తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు ఈ సమస్యను పరిష్కరించాలి.

– జాల బాలమణి, అక్కన్నపేట

కొత్వాల్‌పల్లి గ్రామ సమీపంలో

మిషన్ భగీరథ నీరు వృథా

రేగోడ్, మార్చి 9 : మండల కేంద్రం నుంచి పెద్దశంకరంపేటకు వెళ్తున్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతున్నది. పైపులైన్ లీకేజీతో నీరు కలుషితమవుతున్నదని స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు తాగునీరిచ్చే పథకాన్ని ప్రవేశపెడితే, లీకేజీలు ఏర్పడ్డ అధికారుల నిర్లక్ష్యంగా మరమ్మతులు చేయకపోవడంతో నీరంతా వృథాగా పోతున్నదని ప్రజలు వాపోతున్నారు.

రేగోడ్‌లో (కట్టెల మిషన్ వద్ద)వృథా అవుతున్న మిషన్ భగీరథ నీరు

ఆర్థిక సాయం అందజేత

చిన్నశంకరంపేట, మార్చి 9: మండలంలోని సూరారంలో కర్ణంభూపాల్ మృతి చెందాడు. బాధిత కుటుంబానికి తాపీ మేస్త్రీ సంఘం, భజన మండలి నాయకులు రూ. 10వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందించి అండగా నిలిచారు.

విద్యుత్ షాక్‌తో దివ్యాంగుడు మృతి

నర్సాపూర్, మార్చి 9: విద్యుత్ షాక్ తగిలి దివ్యాంగుడు మృతిచెందిన ఘటన నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాడాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై పుష్పరాజ్ కథనం ప్రకారం.. మండలంలోని మాడాపూర్ గ్రామానికి చెందిన నవాపేట్ భిక్షపతి(45) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. రోజు మాదిరిగానే గ్రామ శివారులోని తన పొలంలో నీరు పారబెట్టడానికి తన కుమారుడు చరణ్‌తో కలిసి వెళ్లాడు. పొలంలో సర్వీస్ వైర్ తెగిపడి ఉండడంతో దాన్ని సరిచేసే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలిపోయాడు. కుమారుడు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు తెలుపగా, ఘటనా స్థలానికి వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. ఇది గమనించి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

తూప్రాన్, మార్చి 9: బస్టాండ్‌లో బాత్‌రూం కోసం వెళ్లిన వ్యక్తి అక్కడిక్కడే కుప్పకూలి మృతి చెందిన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై శివానందం కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అర్జున్ మొజిందార్ (70) కొంత కాలంగా తూప్రాన్‌లో కూలీ పనులు చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాడు. శనివారం తూప్రాన్ బస్టాండ్‌లో బాత్‌రూం కోసం వెళ్లి లోపల డోర్ పెట్టుకున్న కాసేపటికే అక్కడిక్కడే కుప్పకూలాడు. అరగంట దాటినా బయటకు రాకపోవడంతో అక్కడ సపాయి డోర్ కొట్టి చూడగా ఎలాంటి స్పందన లేదు. దీంతో బాత్‌రూంపైకెక్కి చూడగా అతడు కిందపడిపోయి ఉన్నాడు. వెంటనే బాత్‌రూంలోకి దిగి డోర్ తీసి, పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గెలుపోటములు సహజం

చిన్నశంకరంపేట, మార్చి 9 : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎస్సై నారాయణ తెలిపారు. శనివారం మండలంలోని రుద్రారంలో క్రికెట్ టోర్నీని ఎస్సై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

68 తులాల బంగారం చోరీ

మనోహరాబాద్, మార్చి 9: తాళం వేసిన ఇంట్లోంచి 68 తులాల బంగారాన్ని అపహరించిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపేటలో శనివారం జరిగింది. సీఐ కృష్ణ, ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాదాసు రమేశ్ తన మామ సత్తయ్య మృతి చెందడంతో తూప్రాన్ మండలం వెంకటాయపల్లికి దశదిన కర్మ కోసం కుటుంబంతో సహా ఈ నెల 6న వెళ్లాడు. శుక్రవారం రాత్రి ఇంటికి రాగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. దీంతో ఇంట్లోకి వెళ్లి చూడగా మంచం కింద ఉన్న కబోర్డ్‌లో దాచుకున్న 50 తులాల 5 బంగారం బిస్కెట్లు, బీరువాలోని 18 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ కృష్ణ, ఎస్సై కరుణాకర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం తో ఆధారాలు సేకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777. NT-311861-All

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806-All

CHANGE OF NAME

★I, TOTA VENKATESHAM, S/o. Tota Chandraiah (Old Name), R/o. H.No. 16-81/5/8, Ramayampet (V&M), Medak Dist. Shall Henceforth be known as THOTA VENKATESH, S/o. Thota Chandraiah (New Name). NTZ-324666

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.